క్లుప్తంగా

బోరు మోటారు ప్రారంభం



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని 14వ వార్డు కాకతీయనగర్ కాలనీలో అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో నూతన బోరు మోటార్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కౌన్సిలర్ వంశీ, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, భూపతి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులున్నారు.

బోరుబావి తవ్వకం..

లింగంపేట(ఎల్లారెడ్డి): నల్లమడుగు పెద్దతండాలో ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు బోరుబావి తవ్వకం ప్రారంభించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు. నాయకులు దశరథ్‌నాయక్, నగేష్, రాజు, రాజేశ్వర్‌గౌడ్, పూల్‌సింగ్, శ్రీనివాస్, శివలాల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు



భిక్కనూరు: మండల కేంద్రంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు తమ్మల రాజుకు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డును గ్రామపంచాయతీ ఈవో మహేశ్ గౌడ్ ఆదివారం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ –2025 తరఫున ఈవో మహేశ్ గౌడ్ ఈ అవార్డును అందజేశారు. భౌతిక శాస్త్ర పరిశోధనల్లో విద్యార్థులకు స్ఫూర్తిని అందిస్తున్నందున ఆయనకు ఈ అవార్డును అందజేసినట్లు ఈవో తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం శ్రీనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రథయాత్ర



కామారెడ్డి టౌన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ రథయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ బోలేశ్వర్, నాయకులు అరవింద్, రాజు, గంగరాజు, పర్శురాములు, కవిన్, రామకృష్ణ, గణేష్, రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



బీబీపేట: మండల కేంద్రంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4 నుంచి 7 వరకు జరిగే వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి క్లబ్ సభ్యులు ఆదివారం ఆహ్వానం అందించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యేను కోరారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం



పిట్లం(జుక్కల్): స్వాతంత్య్ర సమరయోధులు శివరావు షెట్కార్ స్మారకార్థం పిట్లంలో వివేకానంద పాఠశాల నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగిసింది. ఈ టోర్నీలో మొత్తం 48 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో పిట్లం – బిచ్కుంద జట్లు తలపడగా.. పిట్లం జట్టు విజేతగా నిలిచింది. రన్నర్, విన్నర్ల విజేతలకు ఆదివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ నగదు, ట్రోఫీలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంబిగే హన్మాండ్లు, ఏఎంసీ మాజీ చైర్మన్ బాబు దొర, నాయకులు నరేందర్, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల పేరుతో మోసం



బిచ్కుంద(జుక్కల్): కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది నుంచి పథకాల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నాల్చర్ రాజు ఆరోపించారు. ఆదివారం బిచ్కుందలో వారు మాట్లాడారు. ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తులను ప్రభుత్వం పక్కన పెట్టిందని, ఒక్క కొత్త కార్డు ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ హయాంలో అందరికి లబ్ధి చేకూరిందని రైతులు, ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. సొసైటీ వైస్ చైర్మన్ యాదవరావు, నాయకులు హన్మండ్లు, గణేష్‌గొండ పాల్గొన్నారు.



బాన్సువాడలో..ఎమ్మెల్యే పోచారం, పక్కన కాసుల



ఎల్లారెడ్డిలో.. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



జుక్కల్‌లో.. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో .. కలెక్టర్ ఆశిష్



డీపీవోలో ..ఎస్పీ సింధుశర్మ



బాన్సువాడ కోర్టులో .. జడ్జి భార్గవి



కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో..



ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో..



బాన్సువాడ డీఎస్పీ కార్యాలయంలో..



రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో..

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లాలో గణతంత్ర వేడుకలు ఆదివారం అంబరాన్నంటాయి. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలతో పాటు పలు ప్రధాన కూడళ్లలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో పాటు స్థానికులు జెండాకు వందనం చేశారు. స్వాతంత్య్ర సమరయోధులకు నివాళులర్పించి వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను గుర్తు చేసుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. పలు చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు అలరించాయి. – సాక్షి నెట్‌వర్క్



మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో..



కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేవీఆర్



బిచ్కుంద పోలీస్‌స్టేషన్‌లో..



పిట్లం పోలీస్ స్టేషన్‌లో..



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద..



టీఎన్జీవోస్ భవనం వద్ద ..



బాన్సువాడ మండల కార్యాలయంలో జెండావిష్కరణకు హాజరైన సబ్‌కలెక్టర్ కిరణ్మయి



ఝాన్సీరాణి వేషధారణలో చిన్నారి



జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో..



జిల్లా కేంద్రంలో.. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



బీబీపేటలో..



బీబీపేట తహసీల్‌లో..



తాడ్వాయి తహసీల్‌లో..



నాగిరెడ్డిపేట తహసీల్‌లో..



పెద్దకొడప్‌గల్ తహసీల్‌లో..



మద్నూర్‌లో తహసీల్‌లో..



సదాశివనగర్ తహసీల్‌లో..



నస్రుల్లాబాద్ తహసీల్‌లో ..



రాజంపేట తహసీల్‌లో..



గాంధారి తహసీల్‌లో..



దోమకొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో..



లింగంపేట బాలుర ఉన్నత పాఠశాలలో..



కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద..



కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో..

కామారెడ్డి అర్బన్: సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

దేవాయిపల్లిలో జాతీయ నాయకుల వేషధారణలో ప్రభుత్వ పాఠశాల చిన్నారులు

రాజంపేటలో..

మహమ్మద్‌నగర్‌లో..

బిచ్కుందలో..

లింగంపేటలో..

ఎల్లారెడ్డిరూరల్: శ్రీవాణి విద్యాలయంలో ..

కామారెడ్డి అర్బన్: సరస్వతి శిశుమందిర్‌లో..

మద్నూర్‌లో ..

ఎల్లారెడ్డి మోడల్‌స్కూల్‌లో మార్చ్‌పాస్ట్ చేస్తున్న విద్యార్థులు

సంక్షిప్తం

పాఠశాలకు డెస్కుల వితరణ.. సన్మానం

మాచారెడ్డి: అక్కాపూర్ గ్రామానికి చెందిన ముత్యాల నర్సింహారెడ్డి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం 20 డెస్కులు, ప్రాథమిక పాఠశాల ఆవరణలో వేదిక నిర్మాణానికి ముందుకు రావడంతో గ్రామస్తులు ఆయనను సన్మానించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజలింగం, మాజీ సర్పంచ్ మమత, మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్ దేవాచారి, తదితరులున్నారు.

విద్యార్థులకు బూట్ల పంపిణీ

కామారెడ్డి రూరల్: గర్గుల్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు ఆదివారం ఎస్‌సీఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ట్రస్టు కన్వీనర్ శ్రీవారి భారతి 330 మంది విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు..

ఎల్లారెడ్డి: లింగారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు తీన్మార్ మల్లన్న బృందం సభ్యులు ఆదివారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. 60 మంది విద్యార్థులకు బ్యాగులను అందించారు. కౌన్సిలర్ రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం ఎన్నిక

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట గ్రామానికి చెందిన ఆర్య వైశ్య సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతల రాజు, ఉపాధ్యక్షుడిగా కొడ కృష్ణ, కార్యదర్శిగా కొత్త సంతోష్‌కుమార్, క్యాషియర్గా జక్సాని పవన్, గౌరవ అధ్యక్షుడిగా చింతల వేణులను ఎన్నుకున్నారు.

మున్నూరుకాపు కార్యవర్గం..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రానికి చెందిన మున్నూరుకాపు సంఘ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బర్ల చందు, ఉపాధ్యక్షుడిగా కదారి రమేశ్, కార్యదర్శిగా బాజ కిషన్, కోశాధికారిగా చందు, సలహాదారులుగా పోశెట్టి, సంగయ్య, ఉదేష్ కుమార్, సాయిలు, మనోహర్, ఆవుల సాయిలులను ఎన్నుకున్నారు.

పదవ తరగతి టాపర్లకు నగదు బహుమతి

లింగంపేట(ఎల్లారెడ్డి): శెట్పల్లిసంగారెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి టాపర్ విద్యార్థులకు ప్రతి ఏటా నగదు బహుమతులు అందజేస్తామని గ్రామానికి చెందిన శోభాశ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం పేరుపై బ్యాంకు అకౌంట్‌లో రూ.లక్ష జమ చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా 2023–24 సంవత్సరంలో టాపర్లుగా నిలిచిన శివకుమార్, నాగరాణిలకు మెమొంటో, రూ.5 వేల చొప్పున అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.